


# తప్పిపోవుట

దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!

**మూల వాక్యము:** మత్తయి 15:14 - వారు గ్రుడ్డివారైయుండి గ్రుడ్డివారికి త్రోవ చూపువారు. గ్రుడ్డివాడు గ్రుడ్డివానికి త్రోవ చూపిన యెడల వారిద్దరు గుంటలో పడుదురు గదా అనెను.

యోబు 6:24 - నాకుపదేశము చేయుడి, నేను మౌనినై యుండెదను. **ఏ విషయమందు నేను తప్పిపోతినో అది నాకు తెలియజేయుడి.**

యాకోబు 3:2 - **అనేకవిషయములలో మన మందరము తప్పిపోవుచున్నాము** .ఎవడైనను మాటయందు తప్పనియెడల అట్టి వాడు లోపము లేనివాడైతన సర్వశరీరమును స్వాధీనమందుంచుకొన (కళ్ళెము పెట్టుకొని) శక్తిగలవాడగును.

చాలా సార్లు మనం క్రొత్త ప్రాంతాల్లో, తెలియని ప్రాంతాల్లో దారి తప్పుతుంటాము. చెన్నైలో అయితే ఆటో డ్రైవర్లు మనలను 500 రూపాయలు మీటర్ తిరిగేంత వరకు తిప్పి మరల మనము ఎక్కిన లొకేషన్ లో దించుతూ ఉంటారు. మనం ఒక అడ్రస్ అడిగితే మరో డైరెక్షన్ లో బస్సు ఎక్కిస్తూ ఉంటారు. అంటే దారి తప్పిస్తారు. అలాగే వాక్యం ఈ తప్పిపోవుట గురించి మనలను హెచ్చరిస్తూ ఉంది.

**ఏ యే విషయాలలో మనం తప్పిపోవుచున్నామో ధ్యానం చేద్దాం :**

1. **పుట్టినతోడనే అబద్ధము లాడుచు తప్పిపోవుచున్నాము:**

   కీర్తన 58:3 - **తల్లి కడుపున పుట్టినది మొదలుకొని భక్తిహీనులు విపరీత బుద్ధి కలిగియుందురు. పుట్టిన తోడనే అబద్ధములాడుచు తప్పిపోవుదురు.**

2. **గొర్రెల వలె త్రోవ తప్పిపోవుచున్నాము:**

   యెషయా 53:6 - **మన మందరము గొర్రెల వలె త్రోవ తప్పిపోతిమి.** మనలో ప్రతివాడును **తనకిష్టమైన త్రోవకు తొలిగెను.** యెహోవా మన యందరి దోషమును అతనిమీద మోపెను.

3. **హృదయాలోచనలలో తప్పిపోవుచున్నాము:**

   కీర్తన 95:10 - నలువది ఏండ్లకాలము ఆ తరమువారివలన నేను విసికి **వారు హృదయమున తప్పిపోవు ప్రజలు** వారు నా మార్గములు తెలిసికొనలేదని అనుకొంటిని.

   హెబ్రీ 3:10 - కావున నేను ఆ తరము వారి వలన విసిగి వీరెల్లప్పుడును **తమ హృదయాలోచనలలో తప్పిపోవు చున్నారు.** నా మార్గములను తెలిసికొనలేదు.

   ఆది 6:5 - నరుల చెడుతనము భూమిమీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి

4. **వాగ్దానము పొందకుండ తప్పిపోవుచున్నాము:**

   హెబ్రీ 4:1 - ఆయన యొక్క విశ్రాంతిలో ప్రవేశించుదుమను వాగ్దానము ఇంక నిలిచియుండగా, మీలో ఎవడైనను ఒకవేళ ఆ **వాగ్దానము పొందకుండ తప్పిపోవునేమో** అని భయము కలిగియుందము.

5. **దేవుని కృపను పొందకుండ తప్పిపోవుచున్నాము:**

హెబ్రీ 12:15 - మీలో ఎవడైనను **దేవుని కృపను పొందకుండ తప్పిపోవునేమో** అనియు, చేదైన వేరు ఏదైనను మొలిచి కలవరపరచుట వలన అనేకులు అపవిత్రులై పోవుదురేమో అనియు

6. **ఆజ్ఞ విషయములో తప్పిపోవుచున్నాము:**

యాకోబు10:2 - ఎవడైనను ధర్మశాస్త్రమంతయు గైకొనియు, **ఒక ఆజ్ఞ విషయములో తప్పిపోయినయెడల**, ఆజ్ఞలన్నిటి విషయములో అపరాధియగును.

7. **విశ్వాస విషయములో తప్పిపోవుచున్నాము:**

1 తిమోతి 6:21 - ఆ విషయములో **ప్రవీణులమని కొందరనుకొని విశ్వాస విషయము తప్పిపోయిరి.** కృప మీకు తోడైయుండునుగాక

**మనము తప్పిపోవుటకు గల కారణాలేమిటో వాక్యంలో గమనిద్దాం :**

1. **దురాశ వలన త్రోవ తప్పిపోవుచున్నాము:**

2 పేతురు 2: 15 **తిన్నని మార్గమును విడిచి బెయోరు కుమారుడైన బిలాము పోయిన మార్గమును బట్టి త్రోవ తప్పిపోయిరి.**

2. **వ్యభిచార మనస్సుతో తప్పిపోవుచున్నాము:**

**హోషేయ 4:12** నా జనులు తాము పెట్టుకొనిన కఱ్ఱయొద్ద విచారణచేయుదురు తమ చేతికఱ్ఱ వారికి సంగతి తెలియజేయును, **వ్యభిచార మనస్సు వారిని త్రోవ తప్పింపగా** వారు తమ దేవుని విసర్జించి వ్యభిచరింతురు.

3. **దేవున్ని విసర్జించి తప్పిపోవుచున్నాము:**

**హోషేయ 7:13** వారికి శ్రమ కలుగును; వారు నన్ను విసర్జించి తప్పిపోయియున్నారు; వారికి నాశనము కలుగును; వారు నామీద తిరుగుబాటు చేసియున్నారు; వారికి క్షయము సంభవించును.నేను వారిని విమోచింపకోరియున్నను వారు నామీద . అబద్ధ ములు చెప్పుదురు .

4. **దర్శనములు చూచి త్రోవ తప్పిపోవుచున్నాము:**

విలాప 2:14 **నీ ప్రవక్తలు నిరర్థకమైన వ్యర్థ దర్శనములు చూచియున్నారు నీవు చెరలోనికి పోకుండ తప్పించుటకై వారు నీ దోషములను నీకు వెల్లడిచేయలేదు** వారు వ్యర్థమైన ఉపదేశములు పొందినవారైరి .**త్రోవతప్పించు దర్శనములు చూచినవారైరి.**

5. **భక్తిహీనమైన ప్రవర్తన వలన తప్పిపోవుచున్నాము:**

సామె 12:26 నీతిమంతుడు తన పొరుగువానికి దారి చూపును **భక్తిహీనుల ప్రవర్తన వారిని దారి తప్పించును.**

ప్రసంగి 5:1 **నీవు దేవుని మందిరమునకు పోవునప్పుడు నీ ప్రవర్తన జాగ్రత్తగా చూచుకొనుము**; బుద్ధిహీనులు అర్పించునట్లుగా బలి అర్పించుటకంటె సమీపించి ఆలకించుట శ్రేష్ఠము; వారు తెలియకయే దుర్మార్గపు పనులు చేయుదురు.

6. **కుమారుని (ప్రభువైన యేసు క్రీస్తు) ముద్దు పెట్టుకొనని కారణంగా త్రోవ తప్పిపోవుచున్నాము:**

కీర్తన 2:12 ఆయన కోపము త్వరగా రగులుకొనును **కుమారుని ముద్దుపెట్టుకొనుడి; లేనియెడల ఆయన కోపించును అప్పుడు మీరు త్రోవ తప్పి నశించెదరు.**ఆయనను ఆశ్రయించువారందరు ధన్యులు.

**7. తప్పిపోయిన వారు దేవునికుమారుని మరల సిలువ వేయుచున్నారు:**

**హెబ్రీ 6:5,6** **దేవుని దివ్యవాక్యమును రాబోవు యుగ సంబంధమైన శక్తుల ప్రభావమును అనుభవించిన తరువాత తప్పిపోయినవారు**, తమ విషయములో దేవుని కుమారుని మరల సిలువవేయుచు, బాహాటముగా ఆయనను అవమాన పరచుచున్నారు. గనుక మారుమనస్సు పొందునట్లు అట్టి వారిని మరల నూతనపరచుట అసాధ్యము.

**త్రోవ తప్పించు వారు ఎవరు ?**

- కాపరులు :

**యిర్మీయా 50:6** నా ప్రజలు త్రోవ తప్పిన గొఱ్ఱెలుగా ఉన్నారు. **వారి కాపరులు కొండల మీదికి వారిని తోలుకొని పోయి వారిని త్రోవ తప్పించిరి.** జనులు కొండకొండకు వెళ్లుచు తాము దిగవలసిన చోటు మరచిపోయిరి.

- నాయకులు :

**యెషయా 9:16** **ఈ జనుల నాయకులు త్రోవ తప్పించువారు** వారిని వెంబడించువారు వారిచేత మింగివేయబడుదురు.

**మనము తప్పిపోకుండా మనలను నడిపించువారు ఎవరు?**

1. అలనాడు పేతురు కోసం వేడుకొనిన ప్రభువు మనం తప్పిపోకుండా నేటి వరకు మన కోసం వేడుకుంటున్నారు

**లూకా 22:32** **నీ నమ్మిక తప్పిపోకుండునట్లు నేను నీకొరకు వేడుకొంటిని**; నీ మనసు తిరిగిన తరువాత నీ సహోదరులను స్థిరపరచుమని చెప్పెను.

**రోమా 8:34** శిక్ష విధించువాడెవడు? చనిపోయిన క్రీస్తు యేసే; అంతే కాదు, మృతులలోనుండి లేచిన వాడును, దేవుని కుడి పార్శ్వమున ఉన్నవాడును, **మన కొరకు విజ్ఞాపనము కూడ చేయువాడును ఆయనే.**

2. మన బలహీనతలను చూచి మన పరిశుద్ధాత్మ దేవుడు కూడా మన బలహీనత కోసం విజ్ఞాపన చేయుచున్నారు.

**రోమా 8:26** అటువలె ఆత్మయు మన బలహీనతను చూచి సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు గాని, **ఉచ్చరింప శక్యముకాని మూలుగులతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచున్నాడు.**

**3.** యేసు క్రీస్తు ప్రభువు మనం కాపరి లేని గొర్రెల వలె ఉండడం చూచి కనికరపడ్డాడు.

**మత్తయి 9:36** ఆయన సమూహములను చూచి, వారు కాపరి లేని గొఱ్ఱెల వలె విసికి చెదరియున్నందున వారిమీద కనికరపడి

**లూకా 19:10** నశించినదానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను.

**సంఖ్యా 27:15** అప్పుడు మోషే యెహోవాతో ఇట్లనెను యెహోవా, సమస్త మానవుల ఆత్మలకు దేవా, యెహోవా సమాజము కాపరిలేని గొఱ్ఱెలవలె ఉండకుండునట్లు ఈ సమాజముమీద ఒకని నియమించుము.

**యెషయా 53:12** కావున గొప్పవారితో నేనతనికి పాలు పంచిపెట్టెదను ఘనులతో కలిసి అతడు కొల్లసొమ్ము విభాగించుకొనునుఏలయనగా మరణము నొందునట్లు అతడు తన ప్రాణమును ధారపోసెను అతిక్రమము చేయువారిలో . ఎంచబడినవాడాయెను**అనేకుల పాపమును భరించుచు తిరుగుబాటు చేసినవారిని గూర్చి విజ్ఞాపనముచేసెను**

**మనకు అప్పగింపబడిన బాధ్యత :**

**లూకా 22:32** **నీ నమ్మిక తప్పిపోకుండునట్లు నేను నీకొరకు వేడుకొంటిని; నీ మనసు తిరిగిన తరువాత నీ సహోదరులను స్థిరపరచుమని చెప్పెను.**




అలాగే మనము కూడా తప్పిపోయే వారి కొరకు విజ్ఞాపన చేయవలసిన వారమైయున్నాము. హెచ్చరించి, ఆదరించి, బలపరచవలసిన వారమైయుంటున్నాము. అలా అనేక మంది కోసం విజ్ఞాపన చేయడానికి మంచి సమయమే ఈ lent కాలము. ఇది training period. సేవకులు మనకు చాలా మంచి విషయాలు నేర్పిస్తారు. మనం నేర్చుకొని అలవర్చుకోవాలి. ఈ 40 దినాలు దేవుడు మీకు ఇచ్చిన మీ దైవసేవకుల్ని ప్రేమించండి. ఆయనతో మంచి సమయం గడపండి. ఈలాంటి వ్యక్తిగత ప్రేమ సహవాసం మీ సేవకునితో మీకు అవసరం. నిర్లక్ష్య పెట్టకండి. ఈ లోకంలో మీ కోసం నిత్యం విజ్ఞాపన చేసేది మీ దైవసేవకుడే గనుక. మీ పట్ల దేవుని చిత్తం ఎలా నెరవేర్చబడుతుందో ఆయన నేర్పిస్తారు.

**ముగింపు:**

కీర్తనాకారుడు ఇలా విజ్ఞాపన చేశాడు.

**కీర్తన 31:3** నా కొండ నాకోట నీవే నీ నామమును బట్టి త్రోవ చూపి నన్ను నడిపించుము నా ఆశ్రయదుర్గము నీవే.

మనం నడువవలసిన త్రోవను దేవుడే మనకు నేర్పిస్తారు.

యెషయా 48:17 నీ విమోచకుడును ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడునైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు నీకు ప్రయోజనము కలుగునట్లు నీ దేవుడనైన యెహోవానగు నేనే నీకు ఉపదేశము చేయుదును నీవు నడవవలసిన త్రోవను నిన్ను నడిపించుదును.

త్రోవ తప్పిన మనలను ఆయనే వెదకి రక్షిస్తాడు.

**యెహెజ్కేలు 34:15,16** నేనే నా గొఱ్ఱలను మేపి పరుండబెట్టుదును; ఇదే ప్రభువగు యెహోవా వాక్కు. తప్పిపోయిన దానిని నేను వెదకుదును, తోలివేసిన దానిని మరల తోలుకొని వచ్చెదను, గాయపడిన దానికి కట్లు కట్టుదును, దుర్బలముగా ఉన్న దానిని బలపరచుదును; అయితే క్రొవ్విన వాటికిని బలము గల వాటికిని శిక్షయను మేతపెట్టి లయపరచెదను.

మన బాధ్యత :

**సామె 22:6** బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము వాడు పెద్దవాడైనప్పుడు దానినుండి తొలగిపోడు.

మీ పిల్లలకు చదువు నేర్పించడానికి లక్షలు పోసి రెసిడెన్షియల్ స్కూల్ లో చదివిస్తున్నారు. మరి దేవుని యందు భయభక్తులు నేర్పించడానికి మీ పిల్లలను మందిరంలో ఎందుకు 40 రోజులు ఉంచరు. మందిరానికి మీరు ఫీజు కట్టనవసరం లేదు. మేలు జరిగిందని మీరు సాక్ష్యం చెబితే అదే మీరిచ్చే ఫీజు. ఇలాంటి భయభక్తులు నేర్పించలేదు. కనుకనే మీ పిల్లలు మీ పైన తిరుగబడుతున్నారు. త్రోవ తప్పి ఎక్కడెక్కడో తిరుగుతున్నారు. వారు తిరగడానికి మీరు లక్ష పెట్టి బైకు పది లక్షలు పెట్టి కారు కొనిస్తున్నారు. వారు తిరుగుతారు. తిరుగబడతారు. అప్పుడు దైవసేవకుడు కనబడతాడా..! అయ్యగారు ప్రార్థన చేయండి. మా వాడు, మా పాప ఇలా తిరుగుతున్నారు. తిరుగబడుతున్నారు అని.

అదే లెంట్ లో మందిరంలో ఉంచి క్రమం నేర్పించి ఉంటే? తప్పెవరిది? మనదా మన పిల్లలదా? ఆదివారం స్కూలు ఎగురగొట్టే ధైర్యం మీకు లేదు. మందిరం ఎగగొడ్తారు. ఏమంటే Education అంటారు. అబ్బో! మీ పిల్లలను తిరిగేలా, తిరుగబడేలా, చేసే ఈ Education మీకు గొప్ప, దేవునికి లెక్క చెప్పాలి. తప్పించుకోలేవు. ప్రియ సహోదరుడా, ప్రియ సహోదరి. జాగ్రత్త, యేసయ్య దగ్గర సాకులు చెప్పగలవా ?

సేవకులారా ! మీ మందతో ఇలా వ్యక్తిగత, భారభరితమైన అనుబంధం కలిగి ఉండండి. మీ పరిచర్యను ప్రభువుకు ఇష్టమైన పరిచర్యగా రూపుదిద్దండి. మీ మందకు తప్పిపోకుండా వుండడం నేర్పించండి., తప్పిపోతే తిరిగి గొర్రెలను తీసుకొని రావడం, గాయాలకు కట్టు కట్టడం చేయండి. ప్రభువు మీకు తోడుగా ఉండును గాక. ఆమేన్, ఆమెన్, ఆమెన్.